భర్త హత్యకు సుపారి 3




ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురు వారం। 31। జూలై। 2025 పేజీలు 5







**శాంపిల్స్ తీసుకోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలం..?**

**జిల్లా పాలన అధికారి స్పందిస్తారా..?**

# యధేచ్ఛగా కల్తీ ఆయిల్ అమ్మకం

కామారెడ్డి ప్రతినిధి జూలై 30, (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా యదేచ్చగా అమ్ముతున్న కల్తీ ఆయిల్ పై వరుస కథనాలు వస్తున్న పట్టించుకోని అధికారులు..? సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లా కేంద్రంలో తనిఖీలు చేస్తున్నారా లేక కాలయాపన చేస్తున్నారా ప్రభుత్వాన్ని బంధాల ప్రకారం ఆయిల్ కంపెనీలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు వారిపై అమితమైన ప్రేమ ఈ అధికారులకు ఎందుకో..?

ప్రజల ప్రాణాలకు ముప్పు వాకీలుతోందని డాక్టర్లు సూచిస్తున్న వైనం, కామారెడ్డిలో ఉన్న ఆసుపత్రుల కు వస్తున్న రోగులకు ముఖ్య కారణం ఆయిల్ వాడకం తగ్గించండి డాక్టర్లు పదే పదే చెబుతున్నారు. వాస్తవానికి స్వచ్ఛమైన ఆయిల్ వల్ల కలిగే ప్రభావం మానవ శరీరానికి కలిగే ప్రమాదం చాలా తక్కువ. అదే కల్తీ ఆయిల్ మరియు లూజ్ ఆయిల్ వాడకం వలన నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మతిమరుపు మందగించడం, పెరాలసిస్ రావడం, నరాల బలహీనత శరీరానికి అస్వస్థత కలిగే రకరకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని డాక్టర్లు చెప్పకనే చెబుతున్నారు. ఈ కల్తీ ఆయిల్ అదేవిధంగా కల్తీ బాబులు చేస్తున్న ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా కామారెడ్డిలో కొనసాగుతున్న వైనం. ఇకనైనా సంబంధిత జిల్లా పాలనాధికారి స్పందిస్తారని మేధావి వర్గం భావిస్తుంది.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

-టియుసిఐ రాష్ట్ర నాయకులు రమేష్




కామారెడ్డి టౌన్ జులై 30, (ప్రజాజ్యోతి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూలై 30న కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా (టి యుసిఐ) నిజాంబాద్ రూరల్ కామారెడ్డి సముక్త జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ , మాట్లాడుతూదశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈఎస్ఐపిఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కార్మికులందరూ సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి అనీష్, జిల్లా నాయకులు, రాజు, గోపాల్ మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

దోమకొండ జూలై 30, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు బుధవారం దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏడుగురికి లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అనంతరెడ్డి, డి సి సి జనరల్ సెక్రెటరీ అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్ , దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారామ్ మధు ముదిరాజ్, మండల యూత్ అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్ , ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి ,పట్టణ యూత్ అధ్యక్షుడు రమేష్ ,శంకర్ రెడ్డి ఐరేణి నరసయ్య ప్రభాకర్ రెడ్డి, బాలరాజ్ ,కొండ అంజామ్, నయీం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## నవోదయ దరఖాస్తు గడువు పొడిగింపు

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 30 ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2026–27 విద్యా సంవత్సరానికై 6వ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును ఆగస్టు 13 వరకు పొడిగించినట్లు నవోదయ విద్యాలయం ఇన్ఛార్జ్ ప్రిన్సిపల్ మను యోహాను బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు గడువు జులై 29న ముగిసిందని విద్యార్థులు, తల్లిదండ్రుల సౌలభ్యం కోసం గడువు పొడిగించినట్లు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. గుర్తింపు పొందిన పాఠశాలలో అర్హత కలిగిన, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు %స్త్రజూం://ఖుజశీఝుఖు. స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## గండివేట్ గ్రామంలో హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్స్ ప్రారంభం



గాంధారి జులై 30(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గండిపేట్ గ్రామంలో బుధవారం రోజు హైమాక్స్ సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో రెండు లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్స్ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, శ్రీనివాస్ ప్రకాష్, కాశీరాం, యాసిక్, సాయిలు, సాగర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**డీఈ విజయసారథి**



ఎల్లారెడ్డి జూలై– 30(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో ట్రాన్స్కో సిబ్బంది పొలం బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ విజయసారథి మాట్లాడుతూ వర్షా కాలంలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందని, కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో జరిగే ప్రమాదాలపై తెలియజేసి పలు జాగ్రత్తలను సూచించారు. తడి చేతులతో స్విచ్చులు వేయడం, కరెంటు ఇంజన్లను, స్టార్టర్లను ముట్టుకోవడం చేయవద్దని తెలిపారు. ఏదైనా కరెంటు సమస్య వస్తే మా సిబ్బందికి తెలియజేయాలన్నారు. రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రప్రసాద్, ఏడీఈ వెంకట్ స్వామి, ఏఈ కాశీరం, లైన్ మెన్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# భర్త హత్యకు సుపారి




**వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..**
**-భార్య సహా నలుగురు అరెస్ట్....**

నాగిరెడ్డిపేట్,జులై30(ప్రజాజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించడానికి భార్య తన ప్రియుడితో కలిసి రూ.లక్ష సుపారీ గ్యాంగ్‌ను మాట్లాడింది.హత్య చేసేందుకు దుండగులు దాడి చేస్తున్న క్రమంలో భర్త తప్పించుకొని పారిపోవడంతో భార్య,ఆమె ప్రియుడితోపాటు సుపారీ గ్యాంగ్ నిందితులు కటకటాలపాలైన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామంలో చోటుచేసుకుంది.డిఎస్పీ శ్రీనివాస్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. చిన్నఆత్మకూర్ గ్రామానికి చెందిన పల్లె రవి,సంపూర్ణ భార్యాభర్తలు.అదే గ్రామానికి చెందిన జాన్సన్ గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఏర్పడింది.వివాహేతర సంబంధంకు భర్త రవి అడుస్తున్నాడని హత్య చేస్తే అడ్డు తొలగడంతోపాటు అతని ఆస్థి కూడా తమకు దక్కుతుందని ఇద్దరు కుట్ర పన్నారు.ఈ నేపథ్యంలో జాన్సన్ చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన నవీన్,తాండూర్ గ్రామానికి చెందిన చాకలి రాజు,మరో మైనర్ బాలుడితో కలిసి రవిని హత్యాచేసేందుకు కుట్రపన్నారు.పథకం ప్రకారం నిందితురాలి భర్త రవికి డబ్బులు అప్పుగా ఇప్పిస్తామని చెప్పి పెద్దారెడ్డి గ్రామా శివారులో ఉన్న డంపింగ్ యార్డు వద్దకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు.అక్కడ నలుగురు మద్యం తాగుతున్న సమయంలో సుత్తెతో రవిపై దాడి చేసేందుకు ప్రయత్నించారు.దింతో వారి నుండి తప్పించుకొని రవి సమీపంలో ఉన్న ఫామ్ హౌస్ వైపు పరిగెత్తాడు.అయినప్పటికీ నిందితులు రవిని వెంబడించి దాడి చేసేందుకు ప్రయత్నించారు.దింతో రవి ఫామ్ హౌస్ లోకి పరిగెత్తి ప్రాణాలు రక్షించుకున్నాడు.ఫామ్ హౌస్ లో ఉన్న స్థానికులు వెంటనే 108 సమాచారం అందించడంతో అంబులెన్సు సహాయంతో రవిని ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి సిబ్బంది వెంటనే భార్య సంపూర్ణకు సమాచారం ఇచ్చారు.మరుసటి రోజు ఉదయం సంపూర్ణ నాగిరెడ్డిపేట పోలీసులకు ఆశ్రయించారు.తన భర్త రవిని అప్పుగా డబ్బు ఇప్పిస్తానని చెప్పి హత్యా చేసేందుకు జాన్సన్ కుట్ర పన్నాడని పోలీసులకు పిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని .. ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో రెండు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు.విచారణలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.బాధితుడి భార్య సంపూర్ణ,ఆమె ప్రియుడు జాన్సన్ తో టు గ్యాంగ్‌కు చెందిన ముగ్గురిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ వివరించారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన సుత్తి,రక్తపు మరకలు ఉన్న దుస్తులు,మూడు మొబైల్స్,రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.కేసు ఛేదించడంలో చురుకైన పాత్ర పోషించిన నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్‌కు మరమ్మతులు



బిక్కనూరు జూలై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన పెద్ద బచ్చు గారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో "కౌసల్య దేవి ఫౌండేషన్"ద్వారా భిక్కనూరులోని బస్టాండ్ మరమ్మతు పనులను సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా చేయడం జరిగింది .ఇందులో భాగంగా బస్టాండ్ కు కలర్ ,ప్రయాణికుల సౌకర్యార్థం బల్లాలు, రాత్రి వేళల్లో మహిళల భద్రత కోసం లైటింగ్, బస్టాండు ఆవరణలోని గుంతలను సిమెంటుతో పూడ్చి, పరిసరాలను పరిశుభ్రపరిచి మంచినీటి వసతి కల్పిస్తూ..ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం మెట్లు కట్టించడం జరిగిందని ఆయన తెలిపారు.జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ....ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఒక సామాజిక బాధ్యతతో ఈ పనులు చేసినట్టుగా తెలిపారు. ఈ విషయమే స్థానికులు స్పందించి ఇలాంటి మంచి మనసున్న మనుషులు చాలా అరుదుగా ఉంటారని ప్రజా సౌకర్యార్థం ఇంత కృషి చేసిన జ్ఞాన ప్రకాష్ రెడ్డిని ప్రయాణికులు మరియు బిక్కనూరు గ్రామ ప్రజలు అభినందించారు."ప్రజా జ్యోతి" పత్రిక ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

సదాశివనగర్ జులై 30 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు జన్మదిన సందర్భంగా 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, ప్రతినిధులు మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, గాదారి గంగారెడ్డి, కమలాకర్ రావు, నల్ల మహిపాల్ రెడ్డి, గంగారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఖాచపూర్ మాజీ సర్పంచ్ పరామర్శించిన షబ్బీర్ అలీ

భిక్కనూరు జూలై 30( ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలంలోని ఖాచపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి 20 రోజుల క్రితం గుండెపోటుతో ఆసుపత్రిలో చేరారు.ఈమధ్య చికిత్స పూర్తి చేసుకుని కాచపూర్ గ్రామానికి రావడంతో, ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఫోన్ ద్వారా పరామర్శించడం జరిగింది. అదేవిధంగా మాజీ ఎంపీపీ నరసింగరావు,మాజీ జెడ్పి టి సి తిరుమల్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు కూడా పరామర్శించారు.

# అటవీ భూముల పై జాయింట్ సర్వే

**బిక్కనూరు జులై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామ శివారులలో ఉన్నటువంటి అటవీ భూములు సర్వేనెంబర్ 491 మరియు 563 ఉన్న భూములను స్థానిక గ్రామస్తులు ఆక్రమించుకున్నారని అటవీ శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.**





# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎస్పీ

భిక్కనూరు జులై 30 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లిలోని జ్యోతిబాపూలే పాఠశాల ఆవరణలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.భావి తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని "వన సంరక్షణ మన సంరక్షణ" అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బిక్కనూర్ సిఐ సంపత్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే

భిక్కనూరు జులై 30 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డి తల్లి లింగవ్వ గత శనివారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మరియు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రేవుల సురేందర్ , కిషన్ రావు, రామ్ రెడ్డి తదితరులు తిరుమలరెడ్డి స్వగృహంలో పరామర్శించడం జరిగింది.





# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ

నాగిరెడ్డిపేట్,జులై30(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో నూతనంగా మంజురైనా లబ్ధిదారులకు రేషన్ కార్డులను బుధవారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తో కలిసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 73 మంది లబ్ధిదారులకు మంజురైనా నూతన రేషన్ కార్డులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుశారం పంపిణీ చేసినట్లు తెలిపారు.రాష్ట్రప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రేషన్ కార్డులు మంజురైనా లబ్ధిదారులు మంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేమదన్ మోహన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**-డీఎల్పివో సురేందర్**

నాగిరెడ్డిపేట్,జులై30(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి,డీఎల్పివో సురేందర్ అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన వన మహోత్సవం లో భాగంగా మల్తుమ్మెద పల్లె పకృతి వనంలో కేరళ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మొక్కలు నాటడం వలన వర్షం కురవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేరళ పాఠశాల సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మటన్ షాపులను గ్రామపంచాయితీ ఏర్పాటు చేసిన స్థలంకు తరలించాలి

నాగిరెడ్డిపేట్,జులై30(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో గల మటన్ షాపులను గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసిన స్థలంకు తరలించాలని గ్రామానికి చెందిన సలిం పాషా,వసీం పాషా లు డిఎల్పీవో సురేందర్ ఎంపీడీఓ ప్రభాకర్ చారిలకు బుధవారం వినతి పత్రం అందజేశారు.దుకాణ సముదాయ షటర్ల ముందు గల మురుగు కాలువ ద్వారా మురుగు నీటితో పాటు కోళ్లు,మేకలను వధించిన రక్తపు నీరు రావడం గత 20 సంవత్సరాలుగా జరుగుతుందని,ఇండ్లు పాడావుతున్నాయని గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయితీ తీర్మానం చేసి శాశ్వత పరిస్కారంగా,స్లాటర్ హౌజ్ ను దుకాణ సముదాయంను నిర్మించిన మటన్ షాపులను ఇండ్ల మధ్య నుంచి తొలిగించడం లేదని,ఈ షాపులను తరలించారని కాలనీవాసులు కోరుతూ వినతి పత్రం అందజేశారు.



# మహిళల భాగస్వామ్యంతోనే గ్రామీణ అభివృద్ధి

కమ్మర్ పల్లి జులై 30,ప్రజా జ్యోతి.గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఒక్క కార్యాలయంలో మహిళలు భాగస్వామ్యం కావాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షక బృందం సభ్యులు సుధాకర్ రెడ్డి లోహిత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అమీర్ నగర్ , డి సి తాండ గ్రామపంచాయతీల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన పథకాల అమలు తీరును పర్యవేక్షించడానికి విచ్చేసిన వీరు ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా ఏపీడి ఓంపాల్, ఎమ్మార్వో , ఎంపీడీవో, ఈఈ రాజేశ్వర్, డిఈ రమేష్, ఎంపీఓ, కుంట గంగాధర్, ఏపీఓ విద్యానంద్, వివిధ శాఖల మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన సువర్ణ

ఇందల్వాయి మండలం ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలం కేంద్రంలోని ఐకెపి ఇందిరా కాంతి పథకంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి మహిళ కష్టసుఖాల్లో పాలుపంచుకొని కొత్త గ్రూపులు చేసి వారితో కలిసిమెలిసి ఉండే ఈరోజు ఏపీఎంగా బదిలీ అయి వెళ్తుంటే మండల అధ్యక్షురాలు వివోఏలు ఆమెకు వీడ్కోలు పడకుండా పలకడం చాలా బాధాకరమని వాళ్లు అన్నారు మాలో ఒకరిగా ఉండి పని వచ్చినా రాకున్నా మమ్మల్ని సర్దుకుని పోయిన మా ఏపిఎం ఎప్పుడు మాలో ఉండాలని కోరుకుంటున్నాం అనంతరం మండల అధ్యక్షురాలు శ్యామల మాట్లాడుతూ మాకు తెలియని విషయాలు తెలిపి మా అధ్యక్షురాలను ముందుకు నడిపించిన మా సువర్ణ మేడం ఈరోజు మా ముందు లేకపోవడం చాలా బాధాకరమని శ్యామల అన్నారు సీసీలు అధ్యక్షురాలు వివో ఏలు ఆమెకు వీడ్కోలు పడకడం చాలా బాధాకరమని ఆమె అన్నారు.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

కమ్మర్ పల్లి జులై 30,ప్రజా జ్యోతి. కమ్మరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణ రెడ్డీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు లను చూసారు.మెడికల్ ఆఫీసర్ నర్సింహా స్వామి ని అడిగి తెలుసు కున్నారు. చిన్నపిల్లల గురించి అడిగి తెలుసు కున్నారు. గర్భిణీ మహిళల, ప్రసవల సంఖ్య పెంచలన్నారు.తనిఖీ సమయం లో డాక్టర్ హాషినా బేగం, ఆరోగ్య సిబ్బంది మారుతి, శరత్,మహేందర్, జ్యోతి ఉన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యం లో పొలం బాట

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలం లోని లోల%శీ% గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యం లో రైతు పొలం బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించరూ . ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రైతులకు విద్యుత్తు లైనుకు అవసరమైన చర్యలు చేపట్టి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును అందించే విధంగా రైతులకి విద్యుత్తు పరికరాలపై తగు సూచనలు జాగ్రత్తలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు ఎటువంటి విద్యుత్ సమస్య ఉన్న 1912 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదు చేయవచాన్నారు.. ఇ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపల్లి ఏఈ జ్ఞానేశ్ మరియు వారి సిబ్బంది రైతులు పాల్గొన్నారు



# గుడి కూలగొట్టిన చోటే పునర్నిర్మాణానికి భూమి పూజ



ఎడపల్లి జూలై 30 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం పోచారం, గ్రామం నుండి బషీర్ ఫారం జానకంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన పోచారం గ్రామ శివారులో గత నాల్రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు జెసిబి తో పోచమ్మ ఆలయ స్థలాన్ని ధ్వంసం చేశారు. అది గమనించిన పోచారం గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పురాతన కాలం నుండి అక్కడ పోచారం గ్రామస్తులతో పాటు జానకంపేట గ్రామస్తులు సైతం నాగ పంచమి పండగ పర్వదినం రోజున ప్రత్యేక పూజలు చేస్తారని గ్రామస్తులు తెలిపారు. అలాంటిది ఆదివారం అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘటనకు పాల్పడడంతో గ్రామస్తులు మండిపడ్డారు. ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకొని చట్టపరమైన శిక్ష తోపాటు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎడపల్లి తహసిల్దార్ దత్తాద్రి కి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు యువకులు బోధన్ రూరల్ సిఐ విజయబాబుతోపాటు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ అధికారులు ఘటన స్థలానికి వెళ్లి స్థల పరిశీలన చేశారు. పోచారం గ్రామస్తులు ఎలాంటి ఆందోళనకు చెందోద్దని ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకునే యత్నంలో ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. గ్రామస్తులు ఐక్యతగా ఉండి సోదర భావంతో మెలగాలని పోలీస్ అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. బుధవారం పోచారం గ్రామ శివారులో గల ధ్వంసమైన స్థలంలో పోచమ్మ గుడి నిర్మాణానికి, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు యువకులు భూమి పూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు గ్రామస్తులు గ్రామస్తులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేత



ఎడపల్లి జూలై 30 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అంతర్జాతీయ ప్రతినిధి బాబురావు జన్మదినం పురస్కరించుకొని ఎడపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సుమారు 150 మందికి అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, క్లబ్ అధ్యక్షులు పుష్పలత ప్రధాన కార్యదర్శి మెర్సీ, క్లబ్బు ప్రతినిధులు కదం ప్రకాష్ రావు గంగారెడ్డి మనోజ్ కుమార్ బంద్ శంకర్ కాశీనాథ్ గుప్తా తదితరులు ఉన్నారు.